వైఎస్సార్ సీపీ జెండాకు జేజేలు



మంగళగిరి ఎమ్మెల్యే ఆర్కే కార్యాలయంలో వైఎస్సార్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ మురుగుడు, రాజనారాయణ, ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవి, మునగాల మల్లేశ్వరరావు తదితరులు



తాడేపల్లి వైఎస్సార్ సెంటర్‌లో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు, కార్యకర్తలు

వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు కదంతొక్కారు. వాడవాడలా పార్టీ జెండా రెపరెపలాడింది. ఊరూవాడా ర్యాలీలు నిర్వహించారు. సంక్షేమ వారధులమంటూ నినదించారు. నియోజకవర్గంలోని వివిధ గ్రామాల్లో సేవ కార్యక్రమాలు నిర్వహించారు.

- పండుగలా వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవం
- నగర పురవీధులలో ద్విచక్ర వాహనాల భారీ ర్యాలీ
- ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్సీ మురుగుడు, ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవి, పార్టీ నియోజకవర్గ పరిశీలకులు నిమ్మకాయల రాజనారాయణ

మంగళగిరి: వైఎస్సార్ సీపీ ఆవిర్భవ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. నగర పరిధిలోని ఆటోనగర్‌లోని పార్టీ కార్యాలయంలో దివంగత ముఖ్యమంత్రి, మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి దిచక్ర వాహనాలతో నగర పురవీధులలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఆర్టీసి బస్టాండ్ వద్ద వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పార్టీ మీద అభిమానులు పార్టీ జెండాలోని రంగులతో ప్రత్యేకంగా చేయించిన 12 కేక్‌లను కట్ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమానికి వైఎస్సార్ సీపీ జిల్లా చేనేత విభాగం అధ్యక్షుడు మునగాల మల్లేశ్వరరావు అధ్యక్షత వహించారు. ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాల అమలులో దేశానికే ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. నియోజకవర్గ పరిశీలకుడు నిమ్మకాయల రాజనారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలో 175 నియోజకవర్గాలకు 175 విజయం సాధించాలనేది మంగళగిరితోనే ప్రారంభం కావాలన్నారు. మరో ఏడాదిలో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో పార్టీ నాయకులు, శ్రేణులు సమష్టిగా కృషి చేసి పార్టీ విజయానికి పాటుపడాలన్నారు. ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవి మాట్లాడుతూ చంద్రబాబులా రోజుకో మాట పూటకో అబద్ధం చెప్పే నాయకుడు జగన్‌మోహన్‌రెడ్డి కాదని, చెప్పింది చేయడం మాత్రమే తెలిసిన నాయకుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని పేర్కొన్నారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్‌పర్సన్ మునగాల భాగ్యలక్ష్మి, పట్టణ మహిళా విభాగం అధ్యక్షురాలు సంకె సునీత, జిల్లా కార్యదర్శి ఈపూరి ఆదాం, పార్టీ నాయకులు, సంకా బాలాజి గుప్తా, ఎండీ ఫిరోజ్, గుండా మధు, అన్నపురెడ్డి రామకృష్ణారెడ్డి, గుంటి విజయలక్ష్మి, కురగంటి ఆదాం, మాదల గోపి, సాలి ప్రశాంత్, దేవర సుబ్బారావు, బేతపూడి నర్సయ్య, అంజనేయులు, వ్యాసం అజయ్‌కుమార్, గౌస్, కుంచాల కృష్ణ కిషోర్, దొడ్డక కృష్ణ, సురేష్, వెంకటేశ్వర్లు, పందేటి సాంబశివరావు పాల్గొన్నారు. నగర పరిధిలోని యర్రబాలెంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి పార్టీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు గుండాల శ్రీనివాసరావు, షేక్ గౌస్, పలగాని కోటేశ్వరరావు, షేక్ షఫీ, గోపి, మేరుగ నాగేశ్వరరావు, దానబోయిన నాగయ్య, బడేమియా, పలగాని వెంకటరావు, షేక్ ఈసూబ్ పాల్గొన్నారు.

తాడేపల్లిలో..

తాడేపల్లి రూరల్: మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలోని తాడేపల్లి పట్టణం, రూరల్, దుగ్గిరాల మండల పరిధిలో వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. తాడేపల్లి పట్టణ పరిధిలోని వైఎస్సార్ సెంటర్‌లో వైఎస్సార్ విగ్రహం వద్ద పార్టీ పట్టణ కార్యదర్శి బుర్రముక్కు వేణుగోపాల సోమిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఈదులమూడి డేవిడ్‌రాజు జెండా ఆవిష్కరణ చేసి, మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. తాడేపల్లి రూరల్ పరిధిలోని కుంచనపల్లి, ఇప్పటం, గుండిమెడ, ప్రాతూరు, మెల్లెంపూడి, చిర్రావూరు, ఉండవల్లి, కొలనుకొండ, వడ్డేశ్వరం గ్రామాల్లో జరిగిన కార్యక్రమంలో రూరల్ పార్టీ కన్వీనర్ పాటిబండ్ల కృష్ణమూర్తి పాల్గొన్నారు. ఇప్పటంలో వైఎస్సార్‌సీపీ యువజన విభాగం రూరల్ కన్వీనర్ మున్నంగి వివేకానందరెడ్డి, వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమాల్లో దామేష్ రెడ్డి, కత్తిక మల్లికార్జున రావు(బుల్లబ్బాయి), మేకల సాంబశివరావు, మాజీ కౌన్సిలర్లు దర్శి విజయశ్రీ, వేముల లక్ష్మీరోజా, గుంటూరు జిల్లా ఎస్టీ సెల్ కన్వీనర్ మేడా వెంకటేశ్వరరావు, వివిధ విభాగాల కన్వీనర్లు ముదిగొండ ప్రకాష్, ఎ.సంపూర్ణ పార్వతి, బత్తుల దాసు, సయ్యద్ రసూల్, టి.మహేష్ రెడ్డి, గాంధీ, గరుగు శోభనాద్రి, వెంకటప్పారెడ్డి, హుసేన్, రహమాన్, మస్తాన్‌రావు పాల్గొన్నారు.

దుగ్గిరాల...

దుగ్గిరాల మండల పరిధిలోని పలు గ్రామాల్లో వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించారు. దుగ్గిరాల రైలుపేటలో నిర్వహించిన కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. కార్యక్రమంలో ఎంపీపీ దానబోయిన సంతోష రూపవాణి, పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు దానబోయిన వెంకటేశ్వరరావు, సర్పంచి కుషీబాయి, పెరుకలపూడి సర్పంచి గంగల గంగాధర్, వైఎస్సార్ సీపీ మైనార్టీ విభాగం నాయకులు షేక్ సుభాని, కంభంపాటిక్రాంతి కుమార్, నూతలపాటి కేశవరావు, దాసరి వీరయ్య, వడ్డేశ్వరపు రజనీకాంత్, రత్నం, పిల్లి ధర్మరత్నం, షేక్ జానీ బాషా, నలుకుర్తి ఏసుపాదం పాల్గొన్నారు.

తాడికొండ పరిధిలో..

తాడికొండ: జగనన్న అలుపెరుగని సుదీర్ఘ పోరాటంతోనే వైఎస్సార్ సీపీ ఘన విజయం సాధించిందని నియోజకవర్గ అదనపు సమన్వయకర్త కత్తెర సురేష్ కుమార్ అన్నారు. వైఎస్సార్ సీపీ 13వ ఆవిర్భావ వేడుకలను పురస్కరించుకొని గుంటూరు భారత్‌పేటలోని నియోజకవర్గ కార్యాలయంలో జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు కొమ్మినేని రామచంద్రరావు, బండ్ల పున్నారావు



కేక్ కట్ చేస్తున్న దుగ్గిరాల ఎంపీపీ దానబోయిన సంతోష రూపవాణి తదితరులు

పాల్గొన్నారు.

తుళ్లూరు మండలంలో..

సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి 12 సంవత్సరాల కష్టమే వైఎస్సార్ సీపీ అధికారమని తాడికొండ ఎమ్మెల్యే డాక్టర్ ఉండవల్లి శ్రీదేవి అన్నారు. వైఎస్సార్‌సీపీ 13వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని తుళ్ళూరు తులసీ థియేటర్ వద్ద ఏర్పాటు చేసి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి కేక్ కత్తిరించి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులతో కలసి అన్నదానం చేశారు.

వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని తాడికొండ రావిచెట్టు కూడలిలో తోకల సరోజినీ పలువురు నాయకులు వైఎస్ రాజశేఖర రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కేకును కత్తిరించి మిఠాయిలు పంచిపెట్టారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ జిల్లా కార్యదర్శి మల్లంపాటి రాఘవరెడ్డి, మాజీ గ్రామపార్టీ అధ్యక్షుడు షేక్ మొయినుద్దీన్ పాల్గొన్నారు.

ఘనంగా వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ దినోత్సవం



అన్నదానం చేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ ఉండవల్లి శ్రీదేవి

మేడికొండూరు: మండలంలోని పేరచర్ల, భీమినేనివారిపాలెంలో వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. పేరచర్లలో నిర్వహించిన కార్యక్రమంలో తాడికొండ శాసన సభ్యురాలు డాక్టర్ ఉండవల్లి శ్రీదేవి పాల్గొన్నారు. కేక్ కట్ చేశారు. భీమినేనివారిపాలెంలో నిర్వహించిన కార్యక్రమంలో పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త కత్తెర సురేష్ కుమార్, జెడ్పీటీసీ సభ్యులు కందుల సిద్దయ్య, ఎంపీపీ మన్నవ స్వప్నరాజేష్ పాల్గొన్నారు. కార్యక్రమాల్లో వైస్ ఎంపీపీ భవనం రాజశేఖరరెడ్డి, మండల కన్వీనర్ టి.వంశీకృష్ణ, వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ బాజి, పాములపాటి వెంకటకృష్ణయ్య, జంద్రాసుపల్లి నాగేశ్వరరావు, ఏ శ్రీనివాసరావు, పలుకూరి వెంకటేశ్వర్లు, బొడ్డు చిన సాంబయ్య, చంటి బాజి , నాగేశ్వరరావు, దమారచర్ల కిరణ్ , మన్నవ రాజేష్, దర్గా మగ్బుల్, ఉడతా ప్రభాకర్, నెలకుదుటి శ్రీహరి పాల్గొన్నారు.

పేద ప్రజల ఆశాజ్యోతి వైఎస్ జగన్



పార్టీ జెండాను ఎగురవేస్తున్న నియోజకవర్గ సమన్వయకర్త కత్తెర సురేష్‌కుమార్, జెడ్పీటీసీ డి.కత్తిరేణమ్మ

ఫిరంగిపురం: పేద ప్రజల ఆశాజ్యోతి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని పార్టీ నియోజకవర్గ అదనపు సమన్వయకర్త కత్తెర సురేష్‌కుమార్ కొనియాడారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆదివారం వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పార్టీ జెండాను ఎగురవేశారు. తొలుత దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి చిత్రపటానికి, డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేకును కట్‌చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు దాసరి కత్తిరేణమ్మ, మార్పుల శివరామిరెడ్డి, వైస్ ఎంపీపీ జి.చంద్రం, కె.చిన్నప్పరెడ్డి, చిట్టా అంజిరెడ్డి, పి.జేమ్స్‌ఇన్నయ్య, పి.మరియబాబు, డి.సురేష్, బి.శ్రీనివాసరెడ్డి, పి.చిన్న, బి.అంజిరెడ్డి, మేడాబాబు, డి.మెల్కియా, కె.రామారావు, పి.రఘు, పి.వెంకట్రామిరెడ్డి, ఆర్.రంజన్‌బాబు, టి.కృష్ణ.ఎంపీటీసీ పి.జోస్ఫిన, డి.నరేంద్రకుమార్, ఇజ్రాయిల్,సీతారెడ్డి, దినేష్‌రెడ్డి, వాసు, పిచ్చిరెడ్డి, కె.ఆనంద్, ఆశీర్వాదం, ఖాజావలి, ఎస్.చిన్నప్ప, నాగరాజు, కె.శ్రీనివాసరెడ్డి,వై, యల్లారెడ్డి, ఎం.సుధాకరరెడ్డి, జోజిరెడ్డి, ఖాజావలి పాల్గొన్నారు.

ప్రజల సమస్యల పరిష్కారానికే ప్రతి గడపకు..

- పార్టీ నియోజకవర్గ అదనపు సమన్వయకర్త కత్తెర సురేష్‌కుమార్
- యర్రగుంట్లపాడులో గడప గడపకు మన ప్రభుత్వం

ఫిరంగిపురం: ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రతి గడపకు వెళ్తున్నట్లు పార్టీ నియోజకవర్గ అదనపు సమన్వయకర్త కత్తెర సురేష్‌కుమార్ పేర్కొన్నారు. యర్రగుంట్లపాడులో గడప గడపకు మన ప్రభుత్వం ఆదివారం నిర్వహించారు. తొలుత దివంగత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఎస్సీకాలనీలో గడప గడప వద్దకు వెళ్లి ప్రజలకు ప్రభుత్వం నుంచి అందిన సంక్షేమపథకాల వివరాలు తెలియజేస్తు వారు పొందిన లబ్ధిని వివరించారు. ఇంటింటికి తిరిగి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనారోగ్యానికి గురైన పార్టీ కార్యకర్త జె.కోటేశ్వరరావును పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా కత్తెర మాట్లాడుతూ ప్రతి గ్రామంలో సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేయడం ద్వారా ప్రజలవద్దకే పాలన అందించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని చెప్పారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు డి.కత్తిరేణమ్మ, మార్పుల శివరామిరెడ్డి, పి.మరియబాబు, పాలపాటి రఘు, ఎం.సుధాకరరెడ్డి, శనగల నాగిరెడ్డి, జి.ప్రతాపరెడ్డి, వి.చంద్రశేఖరరెడ్డి, కె.నరేంద్రరెడ్డి, బి.జయరామిరెడ్డి, జె.ప్రసాద్, కె.రాంబాబు, మాణిక్యరావు, జోజిబాబు, ఏసోబు, చింతనాగేశ్వరరావు, పి. వెంకట్రామిరెడ్డి, టి.కృష్ణ, వి.పిచ్చిరెడ్డి, అంజిరెడ్డి, ఎస్.చంద్రశేఖరరెడ్డి, కె.శ్రీనివాసరెడ్డి, జి.రాంబాబు, కె.కొండయ్య, తహసీల్దార్ పద్మనాభుడు, సీఐ వాసు, ఏపీఎం సుజాత, ఏఈలు శ్రీనివాస్, పుల్లారెడ్డి, పీఎస్ వెంకట్రావు, జాకీర్, ఖాజావలి పాల్గొన్నారు.



పథకాలు గురించి వివరిస్తున్న పార్టీ నియోజకవర్గ అదనపు సమన్వయకర్త కత్తెర సురేష్‌కుమార్

ఆటో అదుపు తప్పి.. నలుగురికి గాయాలు

తాడేపల్లి రూరల్: ఆటో బోల్తా పడి నలుగురు గాయపడిన ఘటన ఆదివారం చోటుచేసుకుంది. సేకరించిన వివరాలు.. తెనాలి– మంగళగిరి రోడ్డులో మంచికలపూడి సమీపంలో ద్విచక్ర వాహనదారుడు షడన్ బ్రేక్ వేయడంతో తప్పించబోయిన ఆటో ప్రమాదానికి గురైంది. ఆ సమయంలో డ్రైవర్‌తో కలిపి ఆరుగురు ఉండగా నలుగురు గాయపడ్డారు. సమాచారం అందుకున్న దుగ్గిరాల 108 సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని తెనాలి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. గాయపడిన వారిలో మంచికలపూడికి చెందిన గైరిబోయిన రమాదేవి, తులుసూరి సాంబశివరావు,, యేమినేని పార్వతి, యార్లగడ్డ శివనాగేశ్వరరావుతో పాటు ఆటో డ్రైవర్ కేసన ఆంజనేయులు ఉన్నారు.



గాయాలైన వారికి ప్రథమ చికిత్స నిర్వహిస్తున్న దుగ్గిరాల 108 సిబ్బంది

కొలనుకొండలో శివస్వామి హడావుడి

- ఆరు నెలల నుంచి ఒక్కొక్క విగ్రహం ఏర్పాటుచేసిన వైనం
- తొలగిస్తే ఆత్మహత్య చేసుకుంటానంటూ బెదిరింపులు
- విలువైన భూమిని ఆక్రమించుకోవడానికే అంటున్న తహసీల్దార్

తాడేపల్లి రూరల్: ఎంటీఎంసీ పరిధిలోని కొలనుకొండలో ఇరిగేషన్ భూమిలో పురాతన దేవాలయం ఉంది. దాన్ని పునః నిర్మిస్తున్నాం. అధికారులు కూల్చివేశారంటూ ఆదివారం తాళ్లాయపాలెం శివస్వామి హడావుడి చేశారు. ఈ సందర్భంగా శివస్వామి విలేకరులతో మాట్లాడుతూ కొలనుకొండలో శివయ్య ఆలయం నిర్మాణం చేస్తామంటే అధికారులు ఊరుకోవడం లేదని, చూద్దాం చూద్దాం అని అనడంతో మాకు సహనాలు పోతున్నాయని, హిందూ ధర్మంపై దాడులు చాలా భయంకరంగా జరుగుతున్నాయని, దానిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. అక్కడ గతంలో ఎటువంటి విగ్రహాలు లేవని, ఆరు నెలల క్రితం ఒక నంది విగ్రహాన్ని గుర్తుతెలియని వ్యక్తులు తీసుకువచ్చి పెట్టారని, మూడు వందల సంవత్సరాల క్రితం అక్కడ విగ్రహం ఉంటే మా పెద్దలు ఎందుకు గుర్తించలేదు? మేము పొలానికి వెళ్లినప్పుడు ఎందుకు కనిపించలేదు? ఆరు నెలల క్రితం ఒక నంది విగ్రహం ఏర్పాటు చేశారు. అనంతరం ఒక ఆంజనేయ స్వామి విగ్రహాన్ని కూడా పెట్టారు. ఇప్పుడు శివలింగం ఉందంటున్నారు. మా గ్రామస్తులు కాకుండా ఎక్కడెక్కడి నుంచో వచ్చి ఇక్కడ విగ్రహాలు ఉన్నాయని చెప్పడం వెనుక ఏముందో అర్థం కావడం లేదని, దేవుడి మీద భక్తి వున్న వాళ్లు మా గ్రామంలో ఉన్న పలు దేవాలయాలను అభివృద్ధి చేయాలని కోరుకుంటున్నామని స్థానికులు వాపోతున్నారు.

తహసీల్దార్ మర్రిరెడ్డి నాగిరెడ్డి ఏమన్నారంటే..

ఇదిలా ఉండగా తాడేపల్లి తహసీల్దార్ మర్రిరెడ్డి నాగిరెడ్డి మాట్లాడుతూ తాడేపల్లి రూరల్‌పరిధిలోని కొలనుకొండ గ్రామంలోని 22 సర్వే నెంబర్‌లో ఇది ఇరిగేషన్ చానల్‌కు చెందిన భూమి, కొంతమంది ఆక్రమించుకోవడానికి ప్రయత్నం చేశారు. దానికి కమ్యూనల్ రంగు తీసుకువచ్చి శివలింగం ప్రతిష్టిస్తాం అంటూ మాట్లాడుతున్నారు. శివకోటి రెడ్డి అనే వ్యక్తి కొలనుకొండలో మేము అన్నదానం ఏర్పాటు చేసుకుంటున్నాం అనుమతి ఇవ్వాలని రెండు మూడు సార్లు తహసీల్దార్ కార్యాలయానికి వచ్చారని, మీరు ప్రైవేటు భూముల్లో ఏర్పాటు చేసుకోవాలని చెప్పామని, శివకోటి రెడ్డి దానికి మతం రంగు పూసి శివ స్వామిని పిలిపించి కమ్యూనల్ గొడవ సృష్టిస్తున్నారని, అది చాలా తప్పుగా భావిస్తున్నామని అన్నారు. గతంలో అక్కడ ఎలాంటి విగ్రహాలు లేవని స్పష్టం చేశారు.



నూతనంగా ఏర్పాటు చేసిన శివయ్య విగ్రహం

క్లుప్తంగా

తిరుమలకు పది టన్నుల కూరగాయలు



మంగళగిరి: నగరంలోని పానకాల లక్ష్మీనృసింహస్వామి ఘాట్ రోడ్డు పద్మావతి సమేత వెంకటేశ్వరస్వామి దేవస్థానం వద్ద నుంచి తిరుమలకు పది టన్నులు కూరగాయలు పంపారు. ఆదివారం శ్రీ వెంకటేశ్వరస్వామి భక్త సమాజం ఆధ్వర్యంలో సుమారు రూ.1.25లక్షల విలువైన కూరగాయల లారీని పంపారు. తిరుమల తిరుపతిలో భక్తులకు అన్నప్రసాదం కొరకు కూరగాయలు పంపినట్లు తెలిపారు. కార్యక్రమంలో భక్తసమాజం ప్రతినిధులు చలసాని వెంకటేశ్వరరావు, దామర్ల మహేస్, బిట్రా శ్రీనివాసరావు, ఉద్దంటి శ్రీనివాసరావు, మునగాల సాంబశివరావు, కంట్లకుంట రమేష్, మాచర్ల రామకృష్ణ, అద్దె వెంకటేశ్వరరావు, భూదాటి రవి పాల్గొన్నారు.

రుక్మిణీ హరణం అలంకరణలో లక్ష్మీనృసింహస్వామి



మంగళగిరి: స్థానిక శ్రీ లక్ష్మీనృసింహస్వామి ఆస్థాన అలంకారోత్సవాలలో భాగంగా ఆదివారం రుక్మిణీ హరణం అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. కైంకర్యపరులుగా మంగళగిరికి చెందిన దొడ్డాకుల రంగారావు, సాంబశివరావు, రామోహన్‌రావు వ్యవహరించగా ఆస్థాన కైంకర్యపరులుగా మంగళగిరికి చెందిన దివంగత అంగలూరు శ్రీనివాసాచార్యులు వ్యవహరించారు. భక్తులు పెద్ద సంఖ్యలో స్వామి వారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించగా ఆలయ ఈఓ ఏ రామకోటిరెడ్డి ఉత్సవాన్ని పర్యవేక్షించారు.

ప్రతిభను వెలికితీసేందుకే యాపిల్ నాలెడ్జి కార్నివాల్




మేడికొండూరు: సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుని విద్యార్థులు శాస్త్రవేత్తలుగా ఎదగాలని యాపిల్ విద్యాసంస్థల సెక్రెటరీ ఇమ్మడి రవికుమార్ అన్నారు. మండలంలోని పేరేచర్లలోని యాపిల్ ఇంగ్లిష్ మీడియం హైస్కూల్‌లో ఆదివారం యాపిల్ నాలెడ్జ్ కార్నివాల్ -2023 నిర్వహించారు. కార్నివాల్‌ను ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ దివంగత మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాంను ప్రతి విద్యార్థి ఆదర్శవంతగా తీసుకోవాలని కోరారు. హైస్కూల్ ప్రిన్సిపాల్ మోరపాకుల అజయ్‌కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు కష్టంతో కాకుండా, ఇష్టంతో పని చేస్తే మంచి ఫలితాలు సాధించవచ్చని చెప్పారు. కార్నివాల్ నాలెడ్జ్‌లో సుమారు 250 నమూనాలు ప్రదర్శించారు. కార్యక్రమంలో ఎల్‌కేజీ నుంచి పదో తరగతి విద్యార్థులు ఏర్పాటుచేసిన నమూనాలను ప్రదర్శించారు.

ఉచిత మెగా వైద్యశిబిరంలో 450 మందికి పరీక్షలు

తెనాలి: పట్టణానికి చెందిన స్వచ్ఛంద సంస్థ రెయిన్ బో ట్రస్ట్ 10వ వార్షికోత్సవం సందర్భంగా ఆదివారం ఉచిత మెగా వైద్యశిబిరాన్ని నిర్వహించారు. చెంచుపేటలోని శబరి వృద్ధాలయ ప్రాంగణలో జరిగిన వైద్యశిబిరంలో గుంటూరు ఒమెగా హాస్పిటల్, సుదర్శిని కంటి ఆస్పత్రి, తెనాలిలోని హెల్త్ హాస్పిటల్, అవినాష్ నర్సింగ్ హోమ్, లతాస్ డయాబెటిక్ కేర్ ఆస్పత్రుల వైద్యనిపుణులు క్యాన్సర్ స్క్రీనింగ్, థైరాయిడ్, షుగర్, ఎముకలు, హృద్రోగాలు, సాధారణ వ్యాధులకు వైద్యపరీక్షలు చేశారు. తెనాలి, పరిసరాల నుంచి మొత్తం 450 మంది రాగా వీరిలో 125 మందికి క్యాన్సర్ స్క్రీనింగ్, 100 మందికి కాటరాక్ట్ పరీక్షలు చేశారు.అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. శబరి వృద్ధాలయం నిర్వాహకుడు కొల్లా ధర్మ కుమార్ సౌజన్యంతో ఏర్పాటైన వైద్యశిబిరాన్ని ట్రస్ట్ వ్యవస్థాపకురాలు డాక్టర్ డి.జీవనలత, కళ్యాణి, వరలక్ష్మి, వసంత పర్యవేక్షించారు.

భట్టిప్రోలు గ్రామాభివృద్ధికి కృషి చేస్తాం



భట్టిప్రోలు: భట్టిప్రోలు గ్రామాభివృద్ధికి కృషి చేయాలని టీఎంరావు హైస్కూల్‌లో 1984–1985 విద్యా సంవత్సరం 10వ తరగతి చదివిన విద్యార్థులు నిర్ణయించారు. వారు ఆదివారం హైస్కూల్‌లో ద్వితీయ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. 60 మంది విద్యార్థులు హైస్కూల్లో కలిసి సందడి చేశారు. చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. తమతోపాటు చదువుకున్న రామచంద్రుల లలితా మహాలక్ష్మి సూపరింటెండెంట్ స్థాయి నుంచి హయ్యర్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ డైరెక్టర్‌గా ఉద్యోగోన్నతి పొందిన సందర్భంగా ఆమెను సన్మానించారు.

ఎంపీ నందిగం నివాసంలో వేడుకలు



నివాసంలో కేక్ కట్ చేస్తున్న బాపట్ల ఎంపీ నందిగం సురేష్

ఉద్దండరాయునిపాలెం(తాడికొండ): తుళ్లూరు మండలం ఉద్దండరాయునిపాలెంలోని ఎంపీ నందిగం సురేష్ నివాసంలో ఆదివారం వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కేకును కత్తిరించి ఆయన పలువురు నాయకులకు తినిపించారు.

వృద్ధులకు కళ్లజోళ్ల పంపిణీ

మంగళగిరి: నగరంలోని పెదవడ్లపూడి సెంటర్‌లోని రామనాథం చినకోటయ్య, శివపార్వతమ్మల వృద్ధాశ్రమంలో 50 మంది వృద్ధులకు కళ్ల జోళ్లు ఆదివారం ఉచితంగా పంపిణీ చేశారు. తొలుత కంటి పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో వింజమూరి వినయ్‌కుమార్, ఇండ్ల శ్రీనివాసరావు, ఆకురాతి శంకరరావు, రామనాథం వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

డోకిపర్రులో వైద్యశిబిరానికి విశేష స్పందన

మేడికొండూరు: మండలంలోని డొకిపర్రు గ్రామ నూతన సచివాలయంలో ఆదివారం ఉచిత మెగా వైద్యశిబిరం నిర్వహించారు. డాక్టర్ జ్యోతుల మురళీకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్యశిబిరంలో వైద్యపరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు. ప్రముఖ గుండె వైద్యనిపుణులు సుధీర్ 130 మంది రోగులకు ఉచితంగా పరీక్షలు చేశారు. శిబిరంలో డాక్టర్ మురళీ కృష్ణ, డాక్టర్ సుధీర్, డాక్టర్ వంశీకుమార్, డాక్టర్ ఆసిఫా పాల్గొన్నారు. కార్యక్రమంలో డోకిపర్రు ఎంపీటీసీ నోసిన రామకోటమ్మ, గ్రామ సర్పంచి కొండెపోగు సామ్రాజ్యం, ఉడతా శ్రీనివాసరావు, కోపరేటివ్ సొసైటీ డైరెక్టర్ నోసని కోటేశ్వరరావు, ఎం. శ్రీనివాసరావు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ యువకుడు మృతి

మంగళగిరి: నగర పరిధిలోని నిడమర్రులో కుటుంబ కలహాల నేపథ్యంలో పురుగు మందు తాగి చికిత్స పొందుతున్న యువకుడు మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. రూరల్ పోలీసులు తెలిపిన వివరాలు.. పొత్తూరి రాజు(28) కుటుంబ కలహాలతో ఈ నెల 9వ తేదీన పురుగు మందు తాగి ఆత్మహత్యకు పాల్పడగా గమనించిన కుటుంబసభ్యులు విజయవాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ రాజు ఆదివారం ఉదయం మృతి చెందినట్లు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడాలి

తాడేపల్లి రూరల్: కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తరువాత వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేస్తోందని, నరేంద్రమోదీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా అన్ని రంగాలు పోరాడాల్సిన అవసరం ఉందని ఏపీ రైతుసంఘం గుంటూరు జిల్లా అధ్యక్షుడు జొన్నా శివశంకరరావు పేర్కొన్నారు. ఆదివారం ఎంటీఎంసీ పరిధిలోని చిర్రావూరులో రైతులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎనిమిదిన్నర సంవత్సరాల కాలంలో ప్రభుత్వ రంగ సంస్థలన్నింటిని ప్రైవేటుపరం చేసేందుకు పూనుకుందని అన్నారు. కార్పొరేట్ వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు మూడు నల్లచట్టాలు తెచ్చిందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఏప్రిల్ 5న ఢిల్లీలో నిర్వహించనున్న కార్మిక కర్షక ర్యాలీని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం నాయకులు దొంతిరెడ్డి వెంకటరెడ్డి, కౌలు రైతు సంఘం తాడేపల్లి మండల కార్యదర్శి పల్లె కృష్ణ, వ్యవసాయ కార్మిక సంఘం తాడేపల్లి మండల అధ్యక్షులు పరిమిశెట్టి శివ నాగేశ్వరరావు, పల్లపాటి సుబ్బారావు పాల్గొన్నారు.

తాడేపల్లి రూరల్: కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఏప్రిల్ 5న నిర్వహించనున్న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జెట్టి బాలరాజు అన్నారు. ఆదివారం దుగ్గిరాల మండల పరిధిలోని రేవేంద్రపాడులో ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బాలరాజు మాట్లాడుతూ బీజేపీ అధికారంలోకి వచ్చిన తరువాత గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు పెంచిందని అన్నారు. కార్యక్రమంలో మోర్ల శ్రీనివాసరావు, ఇజ్జిగాని శంకర్, ఈడే వెంకటప్పయ్య, జె.వెంకటేశ్వరరావు, రామారావు, ఎస్ సైదా పాల్గొన్నారు.